ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 126 శుక్రవారం 9-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 7 వెల : 5 రూ/..

# పాక్‌కు చావుదెబ్బ

**కరాచీ, ఓర్మారా పోర్టులపై భారత్ భీకర దాడి..**
**రంగంలోకి ఐఎన్ఎస్ విక్రాంత్**
**దాని వెంట 26 యుద్ధ నౌకలు.. బ్రహ్మోస్ క్షిపణులతో మెరుపుదాడులు?**
**పాక్‌కు చెందిన 10-12 నౌకలు ధ్వంసం.. 1971 పునరావృతం?**



**న్యూఢిల్లీ, మే 8 : గోడ దెబ్బ.. చెంప దెబ్బ.. ఒకేసారి గట్టిగా.. ఘాటుగా తగిలితే! పాకిస్థాన్ పరిస్థితి ఇప్పుడు ఇదే! పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలనే భారత సైన్యం ధ్వంసం చేసింది! పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగానే దాడులు చేశామని స్పష్టం చేసింది! అయినా.. పాకిస్థాన్ కయ్యానికి సై అంది! సమరానికే సిద్ధమంది! యథేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతూ.. మన సైనిక స్థావరాలు, పౌర ఆవాసాలపై గురి పెట్టింది! బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నుంచే.. భారత్‌లోని 15 నగరాల్లోని సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడికి విఫల యత్నం చేసింది! ఆ దాడులను మన 'సుదర్శన చక్రం' (ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్) తుత్తునియలు చేసింది! ప్రతిగా.. లాహోర్ సహా పాకిస్థాన్‌కు చెందిన తొమ్మిది ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై భారత్ భీకర దాడులు చేసింది. దాంతో, మరింత రెచ్చిపోయిన పాకిస్థాన్.. డ్రోన్లు, రాకెట్ల వర్షం కురిపిస్తోంది! భారత్ వాటన్నిటినీ గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేస్తోంది! వెరసి, సరిహద్దు గ్రామాల్లో ఇప్పుడు యుద్ధ వాతావరణం నెలకొంది! దీంతో, అటు పాకిస్థాన్, ఇటు భారత్‌తో అమెరికా సంప్రదింపులు జరిపింది. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని సూచించింది! ఆ చర్చలు విఫలమైన మరు క్షణంలోనే పాకిస్థాన్‌కు చావు దెబ్బ తప్పలేదు! అటు క్వెట్టాను బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ స్వాధీనం చేసుకుంది. దాంతో, అక్కడి నుంచి పాక్ ఆర్మీ పలాయనం చిత్తగిస్తోంది! ఆ వెంటనే.. కరాచీ పోర్టుపై భారత నావికా దళం భీకర దాడి చేసింది! అరేబియా సముద్రంలో ఉన్న ఐఎన్ఎస విక్రాంత్ గ్రూపు నుంచి బ్రహ్మోస్ క్షిపణుల వర్షం కురిపించింది! ఇరు దేశాల మధ్య ఇక.. సమరమే!!**

అరేబియా సముద్రంలోని ఐఎన్ఎస్ విక్రాంత్ బ్యాటిల్ గ్రూప్ నుంచి బ్రహ్మోస్ క్షిపణుల వర్షం కురిపించింది. ఈ దెబ్బకు పోర్టు మంటల్లో చిక్కుకుంది. అక్కడి 10–12 భారీ నౌకలు ధ్వంసమయ్యాయి. 1971 తర్వాత కరాచీ పోర్టుపై భారత్ దాడి చేయడం ఇదే తొలిసారి. ఈ మేరకు గురు వారం అర్ధరాత్రి దాటిన తర్వాత వార్తా కథనాలు వెలువ డ్డాయి. దీనికి సంబంధించి అటు పాక్, ఇటు భారత సైనిక వర్గాల నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. కానీ, నావికా దళంలోని ఉన్నతస్థాయి వర్గాలను ఉటంకిస్తూ పలు టీవీ చానళ్లు, వెబ్‌సైట్లు కథనాలను ప్రసారం చేశాయి. అలాగే, పాకిస్థాన్‌లోని కీలక నావికా స్థావరాల పైనా భారతీయ నావికా దళం దాడులు చేసినట్లు సమాచా రం. ఓవైపు.. అత్యంత కచ్చితత్వంతో ఉగ్ర స్థావరాలపై దాడులు చేసిన భారతీయ వైమానిక దళం.. ఆ తర్వాత పాకిస్థాన్ రాకెట్, డ్రోన్ దాడులనూ సమర్థంగా అడ్డుకుంటోంది. తాజాగా, భారత నావికా దళం కూడా రంగంలోకి దిగింది. అరేబియా సముద్రంలో ఉన్నఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి క్షిపణి దాడులకు శ్రీకారం చుట్టింది. పాక్ కీలక నేవీ స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపించింది. భారీ విధ్వంసం సృష్టించింది. ఫలితంగా, పాకిస్థాన్ తీర ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. రక్షణ శాఖ వర్గాల కథనం ప్రకారం.. అరేబియా సముద్రంలోఐఎన్ఎస్విక్రాంత్‌తో పాటు 26 భారతీయ యుద్ధ నౌకలు ఉన్నాయి. గురువారం అర్ధరాత్రి సమయంలో కరాచీ, ఓర్మారా పోర్టులపె ఐఎన్ఎస్ విక్రాంత్ క్షిపణుల వర్షం కురిపించింది. ఆ సమయంలో కరాచీ నగరమంతా ఆకాశంలో నల్లగా పొగ కమ్మేసింది. పోర్టులో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. పది నుంచి 12 నౌకలు పూర్తిస్థాయిలో ధ్వంసమైనట్లు రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. కరాచీ పోర్టులోని కీలక ప్రాంతా లు కూడా మంటల్లో అంటుకున్నాయని, దాంతో, స్థానికులు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారని వివరించాయి. దాడుల్లో రెండు పోర్టులు తీవ్ర స్థాయిలో ధ్వంసమ య్యాయని, పాకిస్థాన్ రక్షణ సామర్థ్యాన్ని ఇది తీవ్రంగా దెబ్బతీస్తుందని స్థానికవర్గాలు తెలిపాయి. అదే సమయం లో.. ఇదే అదనుగా స్వతంత్ర దేశాన్ని కోరుతున్న బలూచి స్థాన్ లిబరేషన్ ఆర్మీ రంగంలోకి దిగింది. పాకిస్థాన్‌లోని క్వెట్టాపై విరుచుకుపడింది. అక్కడి పాకిస్థాన్ ఆర్మీ స్థావరాలపై బలూచ్ దళాలు వరుస దాడులు చేశాయి. ఈ క్వెట్టా నగరం బలూచిస్థాన్‌కు రాజధాని కూడా కావడం విశేషం. వరుస పేలుళ్లతోపాటు కొద్ది సమ యంపాటు ఇరు వర్గాల మధ్య కాల్పులు కూడా చోటుచేసుకున్నాయి. అనంతరం, క్వెట్టా నగరాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ స్వాధీనం చేసుకుంది. ఫలితంగా.. అక్కడి పాక్ ఆర్మీ క్వెట్టా నుంచి పలాయనం చిత్తగిస్తోందని బలూచ్ వర్గాలు తెలిపాయి. ఇదే జరిగితే.. పాకిస్థాన్ మరోసారి మళ్లీ రెండు ముక్కలు అయ్యేందుకు అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఉగ్రమూకలకు నూకలు చెల్లినట్లే!

**భారత్‌వైపు కన్నెత్తి చూస్తే.. బతికే అర్హత లేనట్లే**
**మా ఆడబిడ్డల నుదుటి సిందూరం తీసినవారికి**
**'ఆపరేషన్ సిందూర్'తో సమాధానం చెబుతాం**
**జవాన్లకు స్ఫూర్తినిచ్చేందుకే ర్యాలీ: సీఎం రేవంత్**




**హైదరాబాద్, మే 8:** భారతదేశ సార్వభౌ మత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించే ప్రసక్తేలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి, దేశాన్ని దెబ్బకొట్టాలని చూసే వారికి, ఉగ్రమూకలకు నూకలు చెల్లినట్లేనని హెచ్చరించారు. ఉగ్రవా దాన్ని తుదిముట్టించే విషయంలో భారత సైన్యానికి 4కోట్ల తెలంగాణ ప్రజలు అండగా నిలుస్తారని తెలిపారు. గురువారం సాయం త్రం సచివాలయం నుంచి నెక్లెసరోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాను భుజానపెట్టుకొని సీఎం రేవంత్‌రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్ల కు స్ఫూర్తినిచ్చేందుకే ఈ ర్యాలీ నిర్వహించి నట్లు చెప్పారు. దేశ భద్రత విషయంలో రాజకీయా లకతీతంగా ప్రజలంతా ఏకమవు తారని తెలిపారు. దేశ ప్రజలు శాంతికా ముకుల న్నారు. మా ఆడబిడ్డల నుదుటి సిందూరం తుడిచేయాలనుకునే వారికి ఆపరే షన్ సిందూర్‌తో సమాధానం చెబుతామని హెచ్చరించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవా దులు దేశ సరిహద్దుల్లోకి చొచ్చుకువచ్చి.. అమాయక ప్రజల్ని పొట్టనపెట్టుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశ భద్రత విషయంలో జెండాలకు, అజెండాలకు అతీతంగా 140 కోట్ల మంది భారతీయులు ఒక్కటవుతారని చెప్పారు. 'పాక్ పాలకులు, ఉగ్రవాదులు సహా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి దాడులు చేయాలనుకునే వారెవరికైనా ఒక్కటే హెచ్చరిక చేస్తున్నాం. మా దేశం వైపు కన్నెత్తి చూస్తే ఎవ్వరినీ వదలం. ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. బతికే అర్హత కోల్పోయినట్లే' అని రేవంత్ హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి రాజకీయాలు ఉన్నా.. దేశ రక్షణ విషయంలో ప్రభుత్వానికి అండగా ఉంటామని కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ చెప్పారని గుర్తుచేశారు. గాంధీజీ శాంతి సిద్ధాంతాన్ని పుణికిపుచ్చుకున్న భారతీయులు.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ, ప్రపంచదేశాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. మన ఆడబిడ్డల నుదుటి తిలకం తుడిచేసిన ఉగ్రమూకలకు ఆపరేషన్ సిందూర్ ద్వారా మన వీరజవాన్లు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ సంఘీభావ ర్యాలీలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు, ఆర్మీ మాజీ అధికారులు, పోలీసులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గగన్‌యాన్ వ్యోమగామి యుద్ధానికి సిద్ధం

**అజిత్ కృష్ణన్‌ను వెనక్కి పిలిపించిన వాయుసేన**



**న్యూఢిల్లీ, మే 8:** ఆపరేష న్ సిందూర్ అనంతరం భా రత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొనడంతో గగన్‌యాన్ వ్యోమగామి అజిత్ కృష్ణన్‌ను వాయుసేన తిరిగి తన యూనిట్‌కు పిలిపించింది. దేశ తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ కోసం ఎంపికైన నలుగురు వైమానిక దళ అధికారుల్లో గ్రూప్ కెప్టెన్ అజిత్ కృష్ణన్ ఒకరు. ఢిల్లీలో జరిగిన గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్ వద్ద ఆయన గురు వారం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తనకు ఐఏఎఫ్ నుంచి పిలుపొచ్చిందని ధ్రువీకరించారు. 2027లో నిర్వహించే గగన్‌యాన్ మిషన్ కోసం అజిత్‌తోపాటు వాయుసేనకు చెందిన అంగద్ ప్రతాప్, శుభాంశు శుక్లా, ప్రశాంత్ బి నాయర్ ఎంపికయ్యారు. 2003లో ఐఏఎఫ్‌లో చేరిన అజిత్‌కు ఎస్‌యూ-30, ఎంకేఐ, మిగ్-29 తదితర యుద్ధ విమానాల్లో దాదాపు 2,900 గంటలు ప్రయాణించిన అనుభవం ఉంది. ప్రస్తుతం ఆయన వాయుసేనలో ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్, టెస్ట్ పైలట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

# 100 మందిని హతమార్చాం

**- పాక్‌లోని ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు.. 9 స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడి చేశాం**
**- ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది.. - పూర్తి వివరాలను ఇప్పుడే వెల్లడించలేం - అఖిలపక్ష సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్**




**న్యూఢిల్లీ, మే 8:** పాక్‌లోని ఉగ్రస్థావరాలపై జరిపిన క్షిపణి దాడుల్లో 100 మంది దాకా ముష్కరులు హతమయ్యారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరులోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత బలగాలు మెరుపు దాడులతో విరుచుకుపడ్డాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరిట నిర్వహించిన ఈ దాడుల గురించి వివరించేందుకు గురువారం ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "పాక్, పీవోకేల్లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించాం. దాదాపు 100మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. దీనికి సంబంధించిన మరింత సమాచారం అందాల్సి ఉంది. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుందన్న ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడే వెల్లడించలేం. ఉద్రిక్తతలను పెంచాలన్న ఉద్దేశం మాకు లేదు. కానీ, పాక్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాత్రం.. వెనక్కి తగ్గేదే లేదు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది" అని చెప్పారు. అలాగే ప్రధాని మోదీ సందేశాన్ని రాజ్‌నాథ్ చదివి వినిపించారు. "భారతీయులందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విలేకరులతో మాట్లాడారు. 'ఆపరేషన్ సిందూర్ వివరాలు, ప్రభుత్వ ఉద్దేశాలను రక్షణమంత్రి ప్రతిపక్ష నేతలకు వివరించారు. అయితే, ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో సాంకేతిక అంశాలను వెల్లడించలేదు. ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో వ్యవహరించాయి. ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ అంశంలో రాజకీయాలకు తావులేదు' అని రిజిజు పేర్కొన్నారు. విపక్ష నేతలు పలు విలువైన సలహాలు, సూచనలు కూడా ఇచ్చారని తెలిపారు. దేశ భద్రత, భారతీయులందరినీ సురక్షితంగా ఉంచడం, ప్రత్యేకించి సరిహద్దు ప్రాంతా ల్లో నెలకొన్న పరిస్థితులపై కొంత ఆందోళన వ్యక్తం చేసినా.. ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని చెప్పారు. యావత్ దేశం కేంద్రానికి, భద్రతా బలగాలకు అండగా ఉన్నాయన్న సందేశం ఇచ్చారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన మన బలగాలకు విపక్ష నేతలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

### ఐక్యంగా నిలబడతాం: రాహుల్

"ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలు ప్రభుత్వానికి అండగా ఉంటాయి. దేశం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కొనసాగుతోందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు" అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో తాము కేంద్రానికి అండగా నిలుస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తెలిపారు. ఇది సున్నితమైన అంశమైనందున, దేశ భద్రత దృష్ట్యా కొన్ని ప్రశ్నలు అడగరాదని రక్షణ మంత్రి చెప్పారన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతున్నందున పూర్తి వివరాలు ఇప్పుడే తెలియజేయలేమని కూడా రాజ్‌నాథ్ చెప్పారని ఖర్గే వివరించారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రపంచానికి స్పష్టమైన సందేశం ఇచ్చినట్లవుతుందని రాహుల్ ప్రభుత్వానికి సూచించారని తెలిపారు. అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోదీ రాకపోవడంపై ఖర్గే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి ఖర్గే, రాహుల్ హాజరుకాగా, డీఎంకే, శివసేన, మజ్లిస్, ఎన్సీపీ, ఎస్పీ, ఆప్, సీపీఎం, జేడీయూ, ఎల్జేపీ నేతలు హాజరవగా.. కేంద్ర ప్రభుత్వం తరఫున మంత్రులు అమిత్ షా, నిర్మల, జైశంకర్, జేపీ నడ్డా పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్‌కు సర్వం సిద్ధం

**గచ్చిబౌలి స్టేడియంలో అన్ని ఏర్పాట్లు పూర్తి**
**రేపటి నుంచి పోటీలు ప్రారంభం**
**ఇప్పటిదాకా 109 మంది అందగత్తెల రాక**
**సామాన్యులకూ పోటీలు చూసే అవకాశం**

**హైదరాబాద్/ గచ్చిబౌలి, మే 8:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న మిస్‌వరల్డ్ పోటీలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తయినట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుంచి ఇప్పటికే 109 దేశాలకు చెందిన పోటీదారులు, ప్రతినిధులు, ఆహ్వానితులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. మరికొంత మంది మరో రెండు రోజుల్లో వస్తారని మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు. వీరికి తోడు మిస్ వరల్డ్ సంస్థ నుంచి 28 మంది నిర్వహణా ప్రతినిధులు, 17 మంది సహాయకులు వచ్చారు. కాగా, మిస్‌వరల్డ్ పోటీదారులు సుమారు 80 మంది గురువారం గచ్చిబౌలి స్టేడియానికి చేరుకొని రిహార్సల్స్ చేశారు. అందాల భామలు స్టేజ్‌పై తమ నడకలతో, నవ్వులతో, ఆకర్షణీయ కాస్ట్యూమ్స్‌తో రిహార్సల్స్‌తో అలరించారు. హైదరాబాద్ నగర సాంస్కృతిక వైభవాన్ని, వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసే లక్ష్యంతో మిస్ వరల్డ్ పోటీదారులతో మే 13న చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్‌ను నిర్వహించనున్నారు. చార్మినార్‌కు పశ్చిమభాగంలో విస్తరించిన లాడ్‌బజార్‌లో సంప్రదాయ లక్కగాజులు ఇతర కళాత్మక వస్తు సామగ్రిని ఉత్పత్తి చేసి విక్రయించే స్థానిక కళాకారులతో మిస్ వరల్డ్ పోటీదారులు సంభాషించనున్నారు. ఈ హెరిటేజ్ వాక్ కార్యక్రమం సుమారు 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఈ సందర్భంగా చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్‌గా ప్రమోట్ చేయనున్నారు.

## ఫాంహౌస్‌లో పడుకొని ప్రేలాపనలా?..

**ఏడాదిలో ఆరోగ్యశాఖకు 11,487 కోట్లు వెచ్చించాం: భట్టి**

**ఖమ్మం, మే 8:** ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని, ఉద్యోగుల డిమాండ్లు, సమస్యలు పరిష్కారానికే అధికారులతో కమిటీ వేశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో వైద్య, ఆరోగ్యశాఖకు 5,959 కోట్ల కేటాయింపులు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యం కోసం ఏడాదిలోనే రూ.11,487కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలం బాలప్పేట సమీపంలో రూ.130 కోట్లతో కొత్తగా నిర్మిస్తున్న ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాలకు గురువారం మంత్రులు భట్టి, దామోదర, తుమ్మల, పొంగులేటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో ఉద్యోగుల కోసం బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలన్నారు. ఫామ్‌హౌసలో పడుకున్న వారు ఇప్పుడు ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. ఆరోగ్యశ్రీకి గత పాలకులు ఏడాదికి రూ.54.12కోట్లు ఖర్చుచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే రూ.306కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఎనిమిది మెడికల్ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రూ.450కోట్లతో 90 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఖమ్మానికి మణిహారంలా ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటవుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే లక్ష్యంతో పనిచేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ అనేక ఆర్థిక ఇబ్బందు లున్నా తమ ప్రభుత్వం మెడికల్, నర్సింగ్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మిస్తున్నందున ఇక్కడ నర్సింగ్ కళాశాల మం జూరు చేయాలని కోరారు.

# సీఎం స్థాయిలో అప్పులు పుడతలేవు అనడం సామర్థనీయం కాదు

**తెలంగాణా ఆర్థిక స్థితి గతులు కాగ్ నివేదిక లో ఉంటది, మీకు తెలిసే అధికారం లోకి వచ్చారు**

**ఉచితాలు తీసెయ్యండి ఎమ్మెల్యే మంత్రులకు జీతభత్యాలు, ఎలవెన్సులు తీసేయాలి**

**పెన్ చాట్...-డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు**

**తొలి సమయం మహబూబాబాద్ ఎప్రెల్ 8:**
అప్పులు పుడుతా లేవు అని సీఎం హెూదా లో మాట్లాడడం సమర్థనీయం కాదు అని మానవ హక్కుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య అన్నారు, రాష్ట్ర ఆర్థిక స్థితి గతులపై సి ఏం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల పై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ మాట్లాడారు ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును చూసి చదివే రాజకీయవేత్తల కంటే చూడకుండా ఏకబిగిన అనర్గళంగా, ప్రజలు సులువుగా అర్థం చేసుకునే విధంగా, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర పరిస్థితిని రాష్ట్ర యాసలోనే మాట్లాడే నికార్సైన నిజాయితీ నాయకుడని మాత్రం సి ఏం రేవంత్ రెడ్డి ని భావిస్తున్నాం. అన్నారు. కానీ పాలన చేస్తున్న అధికార పార్టీ ఇలా అనడం సరైనది కాదు అన్నారు ఎందుకంటే సాధ్యం కాని హామీలను ఇవ్వడం కూడా నేరమే. ఇది నమ్మిన ప్రజలకు పరోక్షంగా చేసే ద్రోహమే అవుతుందిఅన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి కాగ్ నివేదికలో సి ఏం రేవంత్ రెడ్డి కి ముందే తెలుసు అన్నారు. ఆదాయమెంతో క్లియర్గా తెలిసినప్పుడు దాని పూర్వాపరాలు ఏంటో అవగాహన ఉన్నప్పుడు ఎలెక్షన్ ముందే ఈ పరిస్థితిని ఊహించలేదా? మొదట మీరు అన్ని ఉచితాలు తీసేయండి. అప్పుడు రాష్టం బాగుపడుతుంది. మిమ్మల్ని ఉచితాలు ఎవరు అడిగారు? ఆర్టీసీలో స్త్రీలకు ఉచిత ప్రయాణం టికెట్ తీసేయండి. గవర్నమెంట్ కి కొన్ని కోట్ల రూపాయలు డబ్బులు ఆదా అవుతుంది.రైతులకు తప్ప కరెంట్ ఉచితం తీసేయండి. గవర్నమెంట్ కి కొన్ని కోట్ల రూపాయలు డబ్బులు ఆదా అవుతుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ముఖ్యంగా పెన్షన్లు అనర్హులకు చెందుతున్నాయనే కఠోర సత్యాన్ని గ్రహించి రికవరీ చేసే ప్రయత్నం చేయండి. ముందుగా రాజకీయ నాయకుల ఆస్తులు లెక్క పెట్టండి. వారు ఏ విధంగా సంపాదించారో ఆ లెక్కలు బయటకు తీయండి వాటిని తీసి ప్రజల సొమ్మును ప్రజలకు పంచండి. ప్రభుత్వ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అవినీతి అధికారులను, ఉద్యోగులను శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించి వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనపర్చుకోవాలి. 58 సంవత్సరాలకే రిటైర్మెంట్ టైం పెట్టి అందులోని అనుభవజ్ఞులను, నిజాయితీపరులను అవుట్సోర్సింగ్ ద్వారా కంటిన్యూ చేసి వారి సేవలను వినియోగించుకోవాలి. 61 సంవత్సరాల పరిమిత కాలం ఉన్న వీరికి ఈ రకంగా మూడు సంవత్సరాలు తగ్గించి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వవచ్చు మరియు ఔట్సోర్సింగ్ సాలరీలతో వారి సేవలను కూడా వినియోగించుకోవచ్చు. ప్రశాంత్ కిషోర్ లాంటి కింగ్ మేకర్ల కన్నా నిజాయితీ కలిగిన మంచి కలెక్టర్లున్నారు. పాలన వ్యవహారాల్లో మంచిపట్టున్న రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉన్నారు. వారి సహాయం తీసుకుని సరికొత్త చరిత్రను, నవ తెలంగాణను భావితరాలకు ఇవ్వవచ్చు. సీనియర్లని చెప్పి అవగాహన లేని పార్టీ నేతలను విధేయత పేరుతో సలహాదారులుగా పెట్టుకోవడం కంటే గౌరవ వేతనం ఇస్తానంటే ఎందరో సమాజం పట్ల ప్రస్తుత ఆర్థిక స్థితిగతుల పట్ల పూర్తి అవగాహన ఉన్నోళ్లను గౌరవ సలహాదారులుగా నియమించడం ద్వారా మీ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడానికి సిపాయిలుగా పనిచేసేవారు. ప్రజాసేవ అని రాజకీయాల్లోకి వచ్చిన నాయకులు,ప్రజాప్రతినిధులు మరి మీరు లక్షలు లక్షలు జీతాలు తీసుకోనుడు ఎందుకు? ప్రజాసేవ అని రాజకీయాలలోకి వచ్చారు. కదా మీ రాజకీయ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, %ద% మంత్రుల జీతభత్యాలు, అలవెన్సులు , కార్లు, విమానాలు, హెలిక్యాప్టర్ల ఖర్చు, అలాగే ప్రభుత్వ అధికారుల వాహనాల ఖర్చులు, మొత్తం తగ్గించండి. సమాజ సేవ ఉచితంగా చేయండి.పన్నుల రూపంలో వచ్చే ప్రజాదనాన్ని రాజకీయ నాయకుల సౌలభ్యాల నుండి, స్వార్థ ప్రయోజనాల నుండి కాపాడండి. ప్రజా అవసరాలకు వినియోగించండి. మాటల్లోనూ, చేతల్లోనూ, పాలనలోనూ స్పష్టత లేక పోవడంతో ప్రజల్లోనే కదలిక వస్తుంది. ఇప్పటికైనా పాలనా యంత్రాంగంలో మార్పులు చేస్తే ప్రజలు తప్పకుండా బాసటగా ఉంటారు లేనట్లయితే చరిత్రలో చెడ్డ పేరు తెచ్చుకోవాల్సి వస్తుంది.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన

**తొలి సమయం వరంగల్ మే 8**
రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం జరిపించి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య నిర్వాహకులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. నడికుడ మండలంలోని చర్లపల్లి లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా లారీల కొరత, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ




రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ నారాయణ, తహసీల్దార్ నాగరాజు, ఎపిఎం రమాదేవి, ఎఇఓ నాగరాజు తదితరులు ఉన్నారు.



## పాక్ ఉగ్రవాద కేంద్రాలను సమాధి చేయాలి: ఎంపీ రవిచంద్ర

**తొలి సమయం వరంగల్ మే 8**
ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయాలి,ఉగ్రవాదులను తుద ముట్టించాలి అమాయకులైన పర్యాటకులను అమానుషంగా పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల శిబిరాలపై మన రక్షణ దళాలు చేపట్టిన చర్యలకు సెల్యూట్ ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన ముష్కరుల నిర్మూలన చర్యలు దిగ్విజయంగా ముగియాలి రాజకీయాలకు అతీతంగా యావత్ దేశమంతా రక్షణ దళాలకు సంపూర్ణ మద్దతుగా నిలుస్తుంది వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ సభ్యులు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ తెలిపారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు మే 8**
పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి గురువారం రాయపర్తి మరియు తొర్రూరు మండలాల్లో పలు వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తల ఆహ్వానంపై వారు ఈ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.మొదటగా రాయపర్తి మండలంలోని సూర్య తండాలో జరిగిన వివాహ వేడుకకు హాజరైన ఝాన్సి రెడ్డి గ్రామస్తులతో సాన్నిహితంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి వేడుకలు మన సంస్కృతిని, కుటుంబ సంప్రదాయాలను నిలబెట్టే పుణ్యకార్యాలు. సమాజాన్ని ఐక్యంగా ఉంచడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి, అని అన్నారు. తరువాత, తొర్రూరు మండలంలోని రెడ్డి గార్డెన్లో, రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు సురేష్ వివాహ వేడుకలో పాల్గొన్న వారు, అతని కుటుంబాన్ని అభినందిస్తూ, యువత ప్రజాసేవ రంగంలో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.అనంతరం, మాటేడు గ్రామానికి చెందిన గారే బిక్షం–శిరీషా ల వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న వారు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వివాహం ఒక జీవిత ప్రయాణం. పరస్పర నమ్మకం, ప్రేమ, గౌరవంతో ఈ బంధం నిలవాలని నా ఆశీస్సులు, అని తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్న వారిని స్థానిక ప్రజలు ఆత్మీయంగా ఆహ్వానించారు. వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాలు వారికి మద్దతు ప్రకటించారు. హాజరు ద్వారా ఈ కార్యక్రమాలకు ప్రత్యేక ఉత్సాహం నెలకొందని తెలిపారు.

## భూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు : జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**తొలి సమయం వరంగల్ మే 8**
భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. భూ భారతీ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం నడికూడ మండల కేంద్రంలో, నడి కూడ మండలం చర్లపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో పరకాల ఆర్డీఓ నారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్ , గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో విమల, మండల వెరిఫికేషన్ అధికారి హారిక, ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తురు పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి

**తొర్రూరు తొలి సమయం మే 8**



తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామంలో ముదిరాజ్ కులస్తులు ఆహ్వానం మేరకు నిర్వహించిన పెద్దమ్మ తల్లి జాతరలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ జాతరలో వారు ముదిరాజ్ కుల పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. జాతరలు కేవలం ధార్మిక వేడుకలే కాకుండా, సామాజిక సౌభ్రాతృత్వానికి, కలిసికట్టుగా ఉన్నతిరాగడానికి దోహదపడే పర్వదినాలు, అని పేర్కొన్నారు.. ఝాన్సి రెడ్డి ని గ్రామస్తులు ఘనంగా స్వాగతించగా, ముదిరాజ్ కుల పెద్దలు వారికి తమ అభినందనలు తెలిపారు. గ్రామానికి సంబంధించి కొన్ని సమస్యలు వారి దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇక ముదిరాజ్ సమాజం దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందని, వారి అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఝాన్సి రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. వారి కులం ప్రత్యేక గుర్తింపు పొందేలా ప్రభుత్వం తరఫున కృషి చేయాల్సిన అవసరాన్ని వారు ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు పూజల్లో పాల్గొనడం గ్రామస్తుల్లో ఆనందాన్ని కలిగించినట్టు వారు తెలిపారు..

## బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్లో చేరిక

**తొర్రూరు,తొలి సమయం మే 8**




తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నాడు ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో తొర్రూరు మండలం కిష్టపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆత్మీయంగా స్వాగతం తెలిపారు.. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. ఇది కేవలం పార్టీ మార్పు కాదు, ప్రజల కోసం పనిచేయాలనే నిజమైన సంకల్పానికి నిదర్శనం. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా స్వార్థపూరితంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ నాయకత్వంపై కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. అందుకే ప్రజలకు దగ్గరగా ఉండే, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు, అని వ్యాఖ్యానించారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలనే దృక్పథంతో యువత, మహిళలు, రైతులు అందరూ కాంగ్రెస్ వైపు ఆకర్షితమవుతున్నారని వారు అన్నారు. పార్టీలోకి కొత్తగా చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, బాధ్యతలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మండల అధ్యక్షులు, యువజన నేతలు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ప్రజల సంక్షేమం కోసం పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీయే సరైన వేదిక అని పేర్కొన్నారు.

# పార్టీ కోసం పని చేసేవారికే పదవులు...

**ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**

**తొలి సమయం దంతాలపల్లి మే 8**

దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామం బాలాజీ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి,టిపిసిసి ఆదేశాలు మేరకు, రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ సూచనలతో...డీసీసీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ పాల్గొని పార్టీ కోసం పని చేసిన వారికి సంస్థాగత పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు.కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుందని, అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. తానూ కూడా పార్టీ కోసం పని చేశానని, నా పనిని చేసే అధిష్టానం తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందన్నారు. అలాగే డోర్నకల్ నియోజకవర్గంలో ఏంతో మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రతిపక్షంలో ఉన్నపుడు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేశారని గుర్తు చేశారు. అవకాశం వచ్చినా రాకపోయినా... పదవులు ఉన్నా... లేకున్నా పార్టీ సిద్ధాంతం కోసం పని చేస్తే... పదవులు అవే వస్తాయన్నారు.జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయిలలో పర్యటించి, అందరి అభిప్రాయాలు తీసుకుని, జిల్లాలోని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలను ఒపీనియన్



తీసుకుని ఆశావహుల జాబితాను తయారు చేసి, అధిష్టానానికి పంపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు రవళి రెడ్డి దంతాలపల్లి మండల అధ్యక్షులు,తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసోజు రాజశేఖర్,సంపేట రాము , మాజీ ఎంపిటిసి కొమ్మినేని సతీష్ దంతాలపల్లి మండలం యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్,జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మార్కెట్ చైర్మన్లు,డైరెక్టర్లు,గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులతో నాకు అనుబంధం, అనుభవ సంబంధం

**తొలి సమయం వరంగల్ మే 8**

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఎల్ పీ సీ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు కంపెనీ స్థాపన కోసం స్థానిక ప్రజలతో కలిసి కృషి చేయడం జరిగింది 1993 లో స్థాపించిన కంపెనీ కాలక్రమంలో కంపెనీ నష్టాల బాటలో నడిచింది 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మళ్ళీ కంపెనీ ని తెలిపించేందుకు కృషి చేయడం జరిగింది కార్మికులతో నాకు అనుబంధం, అనుభవపూర్వక సంబంధం కార్మికుల కష్టసుఖాలు, హక్కులు కోసమే మే నెల మొత్తం కార్మిక మాసోతవం నిర్వహించడం జరుగుతోంది కార్మికుల కోసం పని ప్రదేశాల్లో యాజమాన్యాలు అన్ని వసతులు కల్పించాలి కార్మికుల పక్షాన పోరాడుతాను కార్మికులు యాజమాన్యాలకు సహకరించాలి న్యాయంగా కార్మికుల దక్కాల్సిన హక్కుల కల్పనలో వారధిగా పని చేస్తాను కార్మికుల డిమాండ్లను నెరవేర్చేందుకు యాజమాన్యం తో మాట్లాడుతాను ఈ సందర్భంగా కార్మిక సంఘాల



నాయకులు వారి సమస్యలను తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు, కంపెనీ కార్మికులు అని కార్మికులను విభజించారని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ జీఎం గణేష్, ఇంచార్జ్ సిన్హా, కార్మిక సంఘాల నాయకులు నాయిని రవి, తిరుపతి, రమణా చారి, బిక్షపతి, సురేందర్, సదానందం, సాయిలు, వెంకటేశ్వర్లు, రమేష్ నాయకులు కోలెపాక రఘు, శ్రీధర్, కుమార్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్నల్ సోఫియా ఖురేషి ఆపరేషన్ సిందూర్‌లో

# చరిత్ర సృష్టించిన వీర మహిళ

**తొలి సమయం వరంగల్ మే 8**



జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద 2025 ఏప్రిల్ 22న జరిగిన దారుణమైన ఉగ్రదాడి భారతదేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు చేపట్టింది. కేవలం 25 నిమిషాల్లో ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన భారత సైన్యం, జైషే-మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ప్రెస్ బ్రీఫింగ్‌లో రెండు మహిళా అధికారులు అందరి దృష్టిని ఆకర్షించారు: కల్నల్ సోఫియా ఖురేషి మరియు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్. ఈ కథనంలో, కల్నల్ సోఫియా ఖురేషి జీవితం, కెరియర్, ఘనతలు, మరియు ఆపరేషన్ సిందూర్‌లో ఆమె కీలక పాత్ర గురించి వివరంగా తెలుసుకుందాం.

**సోఫియా ఖురేషి ఒక సాహసవంతమైన జీవన యాత్ర**

1981లో గుజరాత్‌లోని వడోదరలో జన్మించిన సోఫియా ఖురేషి, చిన్నప్పటి నుండే దేశ సేవ పట్ల అమితమైన ఆసక్తిని ప్రదర్శించారు. ఆమె తాత ఇండియన్ ఆర్మీలో సేవలందించగా, తండ్రి కూడా కొన్ని సంవత్సరాలు సైన్యంలో పనిచేశారు. ఈ సైనిక నేపథ్యం సోఫియా జీవితంపై గాఢమైన ప్రభావం చూపింది. బయోకెమిస్ట్రీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సోఫియా, విద్యా రంగంలో ఉన్నత స్థాయి నైపుణ్యాలతో సైన్యంలో చేరే నిర్ణయం తీసుకున్నారు.

సోఫియా వ్యక్తిగత జీవితం కూడా ఆసక్తికరం. ఆమె భర్త భారత సైన్యంలోని మెకనైజ్డ్ ఇన్ఫాంట్రీలో అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. వారికి ఒక కుమారుడు ఉన్నట్లు ఇంగ్లీష్ మీడియా నివేదికలు తెలిపాయి. సైనిక కుటుంబం నుండి వచ్చిన సోఫియా, తన వృత్తిలోనూ అదే క్రమశిక్షణ మరియు అంకితభావాన్ని ప్రదర్శించారు.

**సైనిక కెరియర్ నిరంతర అభివృద్ధి మరియు ఘనతలు**

సోఫియా ఖురేషి 1999లో భారత సైన్యంలో చేరారు. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసిన ఆమె, లెఫ్టినెంట్ ర్యాంక్‌తో సైన్యంలో అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆమె సిగ్నల్స్ కార్ప్స్‌లో లెఫ్టినెంట్ కల్నల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సిగ్నల్స్ కార్ప్స్‌లో ఆమె పాత్ర కమ్యూనికేషన్ వ్యవస్థలను నిర్వహించడం, సైనిక ఆపరేషన్లలో కీలకమైన సమాచార వినిమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం.దసోఫియా కెరియర్‌లో అనేక మైలురాళ్లు ఉన్నాయి. 2006లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళంలో ఆమె ఆరు సంవత్సరాల పాటు సేవలందించారు. ముఖ్యంగా కాంగోలో జరిగిన మిషన్‌లో ఆమె కీలక పాత్ర పోషించారు. యుద్ధ ప్రాంతాల్లో కాల్పుల విరమణను పర్యవేక్షించడం, స్థానిక ప్రజలకు సహాయం అందించడం వంటి సవాళ్లను ఆమె ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఈ అనుభవం గురించి ఒక మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, "ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో సేవ చేయడం నాకు గర్వకారణం" అని వ్యక్తం చేశారు. 2016లో పూణేలో జరిగిన 'ఎక్సర్సైజ్ ఫోర్స్ 18' అనే అంతర్జాతీయ సైనిక విన్యాసంలో సోఫియా చరిత్ర సృష్టించారు. ఈ కార్యక్రమంలో 18 దేశాల సైనిక బృందాలు పాల్గొనగా, సోఫియా భారత సైనిక దళానికి నాయకత్వం వహించిన తొలి మహిళా అధికారి కావడం విశేషం. ఈ విన్యాసంలో ఆమె ఒక్కరే మహిళా నాయకురాలు కావడం ఆమె సామర్థ్యానికి నిదర్శనం. సదరన్ కమాండ్ అధికారి లెఫ్టినెంట్ జనరల్ బిపిన్ రావత్ ఈ సందర్భంగా సోఫియాను కొనియాడుతూ, "ఆమె ఎంపిక కేవలం సామర్థ్యం మరియు నాయకత్వ లక్షణాల ఆధారంగానే జరిగింది" అని పేర్కొన్నారు.

**ఆపరేషన్ సిందూర్ ధైర్యం మరియు వ్యూహాత్మక నైపుణ్యం**

2025 మే 6-7 తేదీలలో జరిగిన ఆపరేషన్ సిందూర్, భారత సైన్యం యొక్క ఖచ్చితమైన వ్యూహాత్మక సామర్థ్యానికి ఒక నిదర్శనం. ఈ ఆపరేషన్‌లో పాకిస్తాన్ మరియు పీఓకేలోని కోట్లి,ముజఫరాబాద్, బహవల్‌పూర్, మరియు లాహోర్‌లలో ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్ దాడులు నిర్వహించారు. 'ఎ హాకిన్స్' ఎయిర్-టు-సర్ఫేస్ మిస్సైళ్లను ఉపయోగించి, ఈ దాడులు కేవలం 25 నిమిషాల్లో పూర్తయ్యాయి, 80 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ప్రెస్ బ్రీఫింగ్‌లో కల్నల్ సోఫియా ఖురేషి ఆపరేషన్ వివరాలను స్పష్టంగా వివరించారు.గత మూడు దశాబ్దాలుగా పాకిస్తాన్ ఉగ్రవాదులను సృష్టిస్తోంది. మేము లాంచ్‌ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు నిర్వహించాము,అని ఆమె తెలిపారు. ఆమె స్పష్టమైన వివరణ మరియు నమ్మకంతో కూడిన ప్రసంగం నెటిజన్లను ఆకర్షించింది, ఆమె గురించి తెలుసుకునేందుకు ఉత్సాహాన్ని కలిగించింది.

**గౌరవాలు మరియు ప్రశంసలు**

సోఫియా ఖురేషి యొక్క అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఆమె సామర్థ్యానికి నిదర్శనం. 2001-02లో పంజాబ్ సరిహద్దులో జరిగిన ఆపరేషన్ పరాక్రమ్‌లో ఆమె చురుగ్గా పాల్గొన్నందుకు **GOC-in-C** (జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్) ప్రశంసాపత్రం అందుకున్నారు.

అలాగే, ఈశాన్య భారతదేశంలో వరద సహాయక చర్యల సమయంలో కమ్యూనికేషన్ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించినందుకు %ూా-అఅ-జ% (సిగ్నల్ ఆఫీసర్ ఇన్ చీఫ్) ప్రశంసాపత్రం లభించింది. ఈ గౌరవాలు ఆమె అంకితభావం మరియు నైపుణ్యాన్ని స్పష్టంగా తెలియజేస్తాయి.

**సామాజిక ప్రభావం మరియు ప్రేరణ**

కల్నల్ సోఫియా ఖురేషి కేవలం ఒక సైనిక అధికారి మాత్రమే కాదు, ఆమె ఒక స్ఫూర్తి. సైన్యంలో మహిళలు అత్యంత సవాళ్లను ఎదుర్కొని ఉన్నత స్థానాలకు చేరుకోగలరని ఆమె నిరూపించారు. ఆపరేషన్ సిందూర్ బ్రీఫింగ్‌లో ఆమె చూపిన నాయకత్వం మరియు స్పష్టత సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది. ఆమె కథ యువతకు, ముఖ్యంగా మహిళలకు, తమ కలలను సాధించడానికి పట్టుదలతో ముందుకు సాగాలని ప్రేరేపిస్తుంది. కల్నల్ సోఫియా ఖురేషి ఒక సాధారణ సైనికురాలు కాదుబీ ఆమె ధైర్యం, నాయకత్వం, మరియు అంకితభావానికి ప్రతీక. ఆపరేషన్ సిందూర్‌లో ఆమె పాత్ర, ఆమె అద్భుతమైన కెరియర్, మరియు ఆమె సాధించిన ఘనతలు భారత సైన్యంలో మహిళల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాయి.ఆమె కథ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతుంది, దేశ సేవలో అసాధారణమైన ఔన్నత్యాన్ని చాటిచెప్తుంది.

# మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు : సిపిఎం




**తొలిసమయం, ఇల్లందు. మే 8**

పాకిస్థాన్ ఉగ్ర వాద స్థావరాలపై భారత సైన్యం చేసిన ఆపరేషన్ సింధూర్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించింది.మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లందు సిపిఎం మండల కమిటీ సమావేశం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో సీపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమ్మె లో పార్టీ పూర్తిగా ఈ సమ్మె లో ప్రత్యక్షంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఆకులంగా పనిచేస్తున్నదని కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని అన్నారు. అందుకే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు రైతు వ్యవసాయ కార్మికులు గ్రామీణ బందు కు పిలుపు నిచ్చాయని ఇది చారిత్రాత్మక సమ్మె అని ఆయన అన్నారు. పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై మన దేశ సైన్యం చేసిన ఆపరేషన్ సింధూర్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపు తున్నదని అన్నారు.ఈ సమావేశం లో మన్యం మోహన్ రావు, సుల్తాన, ఆలేటి సంధ్య, షేక్ ఖాదర్, మాదారపు వెంకటేశ్వర్లు, కోడెం బోస్,మహమూద్, సత్యనారాయణ కోరి,సంతోష, వాసం మాధవి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# "సాక్షి " పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**-జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి ..**

**-టీయూడబ్ల్యూజే( తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్)ఐజేయు కొత్తగూడ మండల అధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా...**

**తొలిసమయం కొత్తగూడ మే 08**



భారత రాజ్యాంగం కల్పించిన 19 (1) భావ స్వేచ్ఛ ప్రకటన పై పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించవద్దని, జర్నలిస్టులపై పెడుతున్న అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ టియుడ బ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల శాఖ అధ్యక్షులు ఎస్కే సల్మాన్ పాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు జిల్లాలో మాచర్లలో జరిగిన హత్య కేసు కు సంబంధించిన విషయంలో సాక్షి పత్రిక నిజ నిజాలను ప్రచురిస్తే, సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై మరియు మరో ఆరుగురు జర్నలిస్టుల మీద అక్రమంగా క్రిమినల్ కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.... అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మీడియా రక్షణ చట్టాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. మీడియా గొంతు నొక్కాలని ప్రయత్నిస్తే, రాజ్యాంగం జర్నలిస్టులకు కల్పించిన హక్కును కాలరాసినట్లే అని అ ప్రకటనలో అన్నారు.

## హాస్పిటల్ లో జర్నలిస్ట్ నగేష్‌ను పరామర్శించిన ఖమ్మం జిల్లా డబ్ల్యూజేఐ టీం

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం,మే 08**



రాష్ట్ర సెక్రటరీ ఎన్ ఎస్ రావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ బాచిమంచి రమేష్, పాలేరు కన్వీనర్ ఇంద్రకంటి కిరణ్ కుమార్, కమిటీ మెంబెర్ హరీష్ రెడ్డి లతో కలిసి ఆసుపత్రి లో సర్జరీ చేయించు కున్న జర్నలిస్ట్ నగేష్ ను డబ్ల్యూ జే ఐ ఖమ్మం టీం మరియు ప్రతినిధులు పరామర్శించారు జర్నలిస్ట్ ఆరోగ్యం విషయం ను డాక్టర్స్ తో మాట్లాడరు. ఖమ్మం లోని ఆరోగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నగేష్ కు డబ్ల్యూ జె ఐ అండగా ఉంటుందన్నారు.

## ఈవీఎం మెషిన్ తనకి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**తొలి సమయం వరంగల్ మే 8**

త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం ఈ.వి.ఎం గిడ్డంగిని తణిఖీ చేసారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపబడే పిరియాడికల్ తణిఖీ నివేదిక సందర్భంగా ఎనుమాముల మార్కెట్ ప్రాంగణంలో గల ఈ.వి.ఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డ్ హాజరు, సమయపాలన రిజిస్టర్లను కలెక్టర్ తణిఖీ చేసారు. ఈ.వి.ఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సి.సి.టీ.వి కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా,కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో వేగంగా ధాన్యం రవాణా కొనుగోలు

**కొనుగోలు కేంద్రాల నుండి ఖరీదు**

**చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలింపు**



**తొలి సమయం మహబూబాబాద్ మే 08 :**
జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగం పెంచారు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే రైస్ మిల్లులకు తరలించారు ధాన్యం తరలించడం కోసం ప్రత్యేక అధికారులుగా మరిపెడ క్లస్టర్ సర్కిల్ డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తొర్రూరు క్లస్టర్ కు డీఎస్ఓ ప్రేమ్ కుమార్, మహబూబాబాద్ క్లస్టర్ కు మనోజ్, కేసముద్రం క్లస్టర్ కు రమేష్ లను నియమించారు ధాన్యం రవాణా చేయుటకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి,ప్రత్యేక పర్యవేక్షణలో నిత్యం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం టెలికాన్ఫరెన్స్ లు సమీక్షలు నిర్వహించారు ధాన్యాన్ని వెంట వెంటనే తరలించడం కోసం సిబ్బందిని కాంట్రాక్టర్స్ ని హమాలీలను సమన్వయ పరుస్తూ ధాన్యాన్ని తరలించారు, డిమాండ్ కు అనుగుణంగా ముందస్తుగా లారీలను సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి ధాన్యం కొనుగోళ్ల, రవాణా విషయంలో నిత్యం తనిఖీలు పర్యవేక్షణలు చేస్తూ కేంద్రాల నిర్వహకులను సిబ్బందిని హమాలీలను అటు రైతులకు సూచనలు చేశారు. ఉదయం నుండి కేంద్రాల నుండి మరింత వేగంగా రైస్ మిల్లులకు ధాన్యం వెళుతుంది. అన్లోడ్ చేసిన వెంటనే మళ్ళీ లారీలను సంబంధిత అవసరాలు ఉన్న కేంద్రాలకు పంపడం జరుగుతుంది. ఈ ప్రక్రియ నిరంతరం పర్యవేక్షణ చేయడం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, కేసముద్రం మండలం లోనీ తాళ్లపూసపల్లి, కోరుకొండపల్లి, కల్వల , మహమూద్ పట్నం, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, రవాణా చేస్తున్న ప్రక్రియను స్వయంగాపరిశీలించారు,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ , రవాణా చేయు సందర్భాలలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు,జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు




**తొలిసమయం, కొత్తగూడెం మే 08 :**
తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను రవాణా శాఖ బోర్డు సభ్యులు బాదర్ల జోషి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, బ్రెడ్ పంచిన అనంతరం జ్యోతి అనాధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పెప్పర్ స్ప్రే ను సైతం ఎదుర్కొని పోరాడిన యోధుడు పొన్నం ప్రభాకర్ అని ప్రజల మనిషిగా, ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో ఉండే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు కనకరాజు, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, బాలాజీ, కున్సోత్ కిషన్, మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**నూతన తహసీల్దార్‌గా బి బాలకిషన్**

**తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ**

**తొలిసమయం కొత్తగూడ మే 08**



మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండల నూతన తహశీల్దార్ గా బి బాలకిషన్ తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన సత్యనారాయణ ఖమ్మం జిల్లా తిరుమలయ్య పాలెం మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బి బాలకిషన్ మాట్లాడుతూ..మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.మండల ప్రజలు ఏమైన సమస్యలు ఉంటే నేరుగా తమను కలవవచ్చు అని అన్నారు.

### గెజిట్ లిస్టునే ఫోర్జరీ చేసిన “సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఈరగాని బిక్షం పై

# చీటింగ్ కేసు” నమోదు చేయాలి

**తొలి సమయం మహబూబాబాద్ మే 08 :**
జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన నివేషణ స్థలాల లిస్టు లో ఓ జర్నలిస్టు పేరున రౌండప్ చేసి తన పేరును ఎక్కించుకొన్న సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఈ రగాని బిక్షం పై చీటింగ్ కేసు నమోదు చెయ్యాలని దగాపడిన జర్నలిస్టు తొలి సమయం ఎడిటర్ వి అయోధ్య రామయ్య అధికారులను కోరారు. వి, అయోధ్య రామయ్య వివరాల ప్రకారం... 2023లో జర్నలిస్టులకు బీపీ ఏల్ పేరున 58 మందికి నివేషణ స్థలాలు ఇచ్చారు.. నివేషణ స్థలాలు జర్నలిస్టులకు ఇస్తున్న క్రమంలో అక్రిడేషన్ ప్రాతిపదికన ఇచ్చే సంప్రదాయం ఆనవాయితీగా వస్తుంది, కాని మానుకోటలో బిపిఎల్ క్రింద జర్నలిస్టులకు బీపీఎల్ కింద ఇచ్చే నివేషణ స్థలాల్లో అర్హత అనర్హత అనే కోర్రీలు ఈ బిక్షం లాంటి దిక్కుమాలిన చీటర్స్, వెంగిలి కూడు తినే పింజారి వెదవలే తాగుబోతు డీపీఆర్వో కు నేర్పారు అని టాక్ నడుస్తోంది.
58 మందికి నివేషణ స్థలాలు ఇచ్చారు.అయితే 40వ సీరియల్ నంబర్ పై తొలి సమయం ఎడిటర్ వి. అయోధ్య రామయ్య కు నివేషణ స్థలం మంజూరి అయ్యింది. ఆ గెజిట్ లిస్టు తయారు చేసిన ఎమ్మార్వో ట్రాన్స్ఫర్ అయ్యారు. గెజిట్ లిస్టును ఎమ్మార్వో కార్యాలయంలో అధికారులు భద్రపరిచారు,సాక్షి స్టాఫ్ రిపోర్టర్ అతనికి సహకరించిన సాక్షి ఫొటోగ్రాఫర్ మురళీ ధర్ ఎమ్మార్వో ఆఫిస్ లోకి ఎలా జోరబడ్డారో తెలియదు కాని గెజిట్ లిస్టులో లబ్ధిదారుడు అయిన వి అయోధ్య రామయ్య పేరున స్కెచ్ పెన్నుతో రౌండ్ అప్ చేసారు
రౌండ్ అప్ చేసిన లిస్టునే డీపీ ఆర్ ఓ ఆఫిస్ లో భద్ర పరుచ దానికి బదులు మరొక దొంగలిస్టును తయారు చేసి రెండవ తప్పు చేసారు వి. అయోధ్య రామయ్య పేరును నామరూపాలు లేకుండా చేసారు.మొత్తం హౌసింగ్ షాకను మున్సిపాలిటీ శాఖను బురిడీ కొట్టించి సాక్షి రిపోర్టర్ పేరున డోర్ రిజిస్ట్రేషన్ చేపించుకున్నాడు
మొత్తంగా సాక్షి సంస్థలో పనిచేస్తూ వివిధ జిల్లాల్లో మొత్తం 4ప్లాట్స్ అక్రమంగా తీసుకున్నాడు, మొత్తం 3ప్లాట్స్ తీసుకున్నట్లు ఆర్టీఐ ద్వారా అన్యాయం జరిగిన వి. అయోధ్య రామయ్య ప్రూఫ్ చేసారు,4వ ప్లాట్ ఖమ్మం లో కూడా ఆర్టీఐ వేశాడు అదికూడ నిర్ధారణ కాబోతుంది. సిద్దిపేట పేటలో సాక్షి లో పనిచేస్తూ సర్వే నంబర్ 1301 లో 220గజాల ప్లాట్ తీసుకున్నాడు, 2003-04పీరియడ్ లో డోర్నకల్ నియోజకవర్గం నర్సింహుల పేట ప్రజాశక్తి లో పనిచేస్తూ 180గజాల ప్లాట్ తీసుకున్నాడు .అదే క్రమం లో ఖమ్మం లో పనిచేస్తూ అక్కడ కూడా తీసుకున్నాడు అని సమాచారం.ఇతను వార్తల రాయడం కంటే పైరవీలు, వెంచర్స్ యాజమాన్యాల బలహీనత లు, ప్రభత్వ భూములు చెరువు షికాల్లో అగ్గువకు కొనుక్కోవడం,ప్రజా ప్రతినిధులను అధికారులను బురిడీ కొట్టించే మాటల మాంత్రికుడుగా టాక్ నడుస్తోంది..
అన్యాయం జరిగిన వి అయోధ్య రామయ్య జిల్లా కోర్టును ఆశ్రయించాడు, ఆ తీర్పు కాపీ పట్టుకొని హైకోర్టు కు వెళ్లారు అక్కడ బీపీఎల్ కింద జర్నలిస్టులకు అక్రిడేషన్ ప్రాతిపదికగా ఇవ్వాలి, ఉద్యోగబ్యాక్ గ్రౌండ్ అంటూ అనర్హతగురి చేయడం లో శాస్త్రీయతలేదు, వెంటనే అన్ని అర్హతలు ఉన్న వి అయోధ్య రామయ్య కు నివేషణ స్థలం ఇవ్వాలని అధికారులకు హై కోర్ట్ సూచనల చేసింది. వి. అయోధ్య రామయ్య ను ఇన్ని ఇబ్బందులకు గురిచేసిన సాక్షి స్టాఫ్ రిపోర్టర్ వీర గాని బిక్షం పై చీటింగ్ కేసు నమోదు చేసి నివేషణ స్థలం ఇప్పించాలని అధికారులను కోరుకుంటున్నాడు.



| S.No. | Name of the Media | Name of the Journalist | Father Name |
|---|---|---|---|
| 31 | Raj News | JAMPALA SRINIVAS | J.Purushotham |
| 32 | Studio N | BANOTH CHANDER | B.Badru |
| 33 | V6 | REKHA VARMA | K.Varadaiah |
| 34 | All News | JELLI SRAVAN KUMAR | J.Peddulu |
| 35 | All News | JERIPOTHULA MADHU | J.Muthaiah |
| 36 | Jai Telangana TV | PADMAM VIKRANTH | P.Bikshapathi |
| 37 | Jai Telangana TV (INB News) | ALAKUNTLA SRINIVAS | A.Saraiah |
| 38 | Ma Telangana TV | KARAM JEEVAN | K.Upender |
| 39 | News 9 Today | CHIRRAGONI UDAYDHEER | Ch.Venkateswarlu |
| 40 | TV 6 News Bikshaw | Vemula Ayodhya Ramulu | V.Venkaiah |
| 41 | Bahujana TV News | CHATLA KIRAN KUMAR | Ch.Venkataiah |
| 42 | Sri Maruthi Digital Cable Netw | INJAMURI VISHNU KUMAR | I.Venkata Ramanaiah |
| 43 | Bathukamma TV | NALLAKUNTLA KARUNAKAR | N.Ramaiah |
| 44 | News 9 Today | POTHUGANTI SATHISH | P.Upendrachary |
| 45 | PRASARA BHARATHI | SOMA PURUSHOTHAM | S.Rangaiah |
| 46 | 6Tv | Burra Purnachander Rao | B.Venkata Narasaiah |
| 47 | TGN news | LETHAKULA Gopi | L.Venkanna |
| 48 | Vartha | DHARMARAPU SRINIVAS | D.Sailu |
| 49 | Sakshi | C.Yakambram | Ch.Biksham |
| 50 | Metro Evening | DESHABOINA VIJAY | D.Venkateswarlu |
| 51 | Bharath Today | RACHAKONDA PRAVEEN | R.Sankar |
| | A9 Digital | Md.Yakub | Md.Jabbar |
| | TV3 | Bhukya Mohan | B.Lakkiram |
| | Super TV | D. Ravindra Chary | D.Narayana Chary |
| | Super TV | VELPULA KIRAN KUMAR | V.Veera Brahma Chary |
| | Tirumala TV | CH.Sudhakar | Ch.Veeraiah |
| | CVR News | PADMAM MAHESH | P.Bikshapathi |
| | Bathukamma TV | SHETTY VENKANNA | S.Veeranna |

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

**- ఇదొక సువర్ణ అవకాశం - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి సమయం మహబూబాబాద్ మే 08 :**
9తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌లి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు.. తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని... ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

**అభ్యర్థుల అర్హతలు**
ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో
ఐటీఐ (డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్)
డిప్లొమా (సివిల్)
బి.టెక్ (సివిల్)
లేదా ఇతర సమానమైన అర్హత

దరఖాస్తు విధానం
దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చు.
దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే)

**ఫీజు వివరాలు**
ఓసీ అభ్యర్థులకు రూ.10,000/-
బీసీ అభ్యర్థులకు రూ.5,000/-
ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500/-

లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని... అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ పేర్కొన్నారు

# తలసేమియా వ్యాధి పై అవగాహన కల్పించాలి

**- మేనరిక వివాహాలకు దూరం పాటించాలి**

**- ఇది జన్యు పరమైన వ్యాధి.. - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**




**తొలి సమయం మహబూబాబాద్, మే.8**
క్షేత్రస్థాయి సిబ్బంది తలసీమియా వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలని, మేనరిక వివాహలకు దూరం పాటించాలి అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు .ప్రపంచ తలసీమియా దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసు గారితో కలిసి జండా ఊపి ప్రారంభించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , టీ హబ్, పాలియేటివ్ కేర్, డిఐఈసిద సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ ర్యాలీ ని వుద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ 2025 ప్రపంచ తలసేమియా దినోత్సవం యొక్క థీమ్ “ తలసేమియా కోసం కలిసి సమాజాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం అని .” ఈ థీమ్ తలసీమియాతో బాదపడుతున్నవారికి మద్దతు ఇవ్వడానికి సమిష్టి ప్రయత్నాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. జిల్లాలో దాదాపుగా 167 మంది చిన్నారులు తలసీమియా వ్యాధితో బాధపడుతున్నారని , ఇది ఒక జన్యు సంబంధమైనటువంటి వ్యాధి అని, వ్యాధితో బాధపడుతున్నవారు, వారి కుటుంబ సభ్యులు జన్యు పరీక్షలు చేయించుకోవాలని. వీరికి తరచుగా రక్త మార్పిడి అవసరము ఉంటుందన్నారు. నెలల వయస్సులోనే ఈ వ్యాధి లక్షణాలను మనం గుర్తించవచ్చునని వీరిలో ఎదుగుదల సరిగా ఉండదని మొహం పీక్కుపోయినట్లుగా ఉండి నీరసంగా ఉంటారని తొందరగా అనారోగ్యం బారిన పడతారన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వీరికి ప్రతి రెండు మూడు వారాలకు ఒకసారి రక్త మార్పిడి అవసరం ఉంటుందని అలాగే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న కుటుంబ సభ్యులు, వివాహం చేసుకోవాలనుకున్నప్పుడు అలాగే గర్భవతి కావాలనుకున్నప్పుడు తప్పనిసరిగా తలసీమియా స్క్రీనింగ్ టెస్ట్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహబూబాబాద్ సిబ్బంది, టీ హబ్, పాలియేటివ్ కేర్, డిఐఈసిస సిబ్బంది, టీ హబ్ మేనేజర్ అనురాధ, హెచ్ ఈ ఓ కేవీఎన్ స్వామి, రామకృష్ణ, ఆరోగ్య విద్యా బోధకులు కేవి రాజు, హెల్త్ అసిస్టెంట్ లు లింగారెడ్డి, సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ బ్రమ్మాచారి , ల్యాబ్ టెక్నీషియన్లు,ఏఎన్ఎంలు ,ఆశాలు, ఫిజియో థెరపిస్ట్ లు, డిఐఈసిగ మేనేజర్ విజ్ఞేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101